క్లుప్తంగా

సుంకవల్లి ప్రసాదరావుకు ఘన నివాళి



సుంకవల్లి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, భీమడోలు సుగరు ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ సుంకవల్లి ప్రసాదరావు సంస్మరణ దినోత్సవం బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఖమ్మం ఎంపీ నామానాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కొండ్రెడ్డి విశ్వనాథం తదితరులు ప్రసాదరావు చిత్రపటానికి పూలుమాల వేసి నివాళులర్పించారు. ప్రసాదరావు కుమారుడు వెంకటరమణను పరామర్శించారు. వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, పార్టీ నాయకులు నారాయణ సత్తిపండు, ఏలేటి సురేష్, ఏలేటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మానవత సభ్యులు నిర్వహించిన సంతాప సభలో గుణ్ణం బుల్లియ్య, బొమ్మిడి అప్పారావు, దొంతంశెట్టి సత్యనారాయణ, పుప్పాలగోపి పాల్గొన్నారు.

నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్‌లో విద్యార్థుల ప్రతిభ



విజేతలకు అవార్డులను అందజేస్తున్న సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరికుమార్

దెందులూరు: ప్రతిభ ఏ రంగంలోనైనా గుర్తింపు తెచ్చిపెడుతుందని గోపన్నపాలెం సర్పంచ్ కోటే నాగమల్లేశ్వరికుమార్, హెచ్ఎం స్వర్ణలత అన్నారు. బుధవారం గోపన్నపాలెం ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా నేషనల్ ఆర్ట్ కాంపిటీషన్ గుంటూరులో పాఠశాల విద్యార్థులు గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన ఓ.సులోచన, ఫణి, నాగేంద్రకు అవార్డు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, మాసగిరి శ్రీనివాస్, అరుణ, సుభాషిణి, హేబేలు, జాస్మిన్, ఎంపీటీసీలు ఏనుగు అంజలి ప్రసాద్, సువ్వా ప్రభుదాసు ఉన్నారు.

ముస్తాబైన రామాలయాలు

దెందులూరు: శ్రీరామనవమి వేడుకలకు రామాలయాలు ముస్తాబయ్యాయి. మండలంలో వందేళ్లకుపైగా ఏర్పాటు చేసిన రామాలయంతో పాటు గ్రామాల్లోని రామాలయాలు ముస్తాబయ్యాయి. ఆలయాల ఎదుట చలువ పందిళ్లు వేశారు. టీటీడీ నిర్దేశించిన ముహూర్తానికే అన్ని రామాలయాల్లో స్వామి వారి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తామని ఆలయ అర్చకులు వివరించారు.

విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు

పెదవేగి : గ్రామస్థాయిలో సేవలందించేందుకు ఏర్పాటుచేసిన సచివాలయాల ఉద్యోగులు విధుల్లో అలసత్వం వహిస్తే సహించబోమని సచివాలయాల డివిజనల్ డెవలెప్‌మెంట్ ప్రత్యేక అధికారి (డీఎల్‌డీఓ) జి రమణ హెచ్చరించారు. పెదవేగి మండలంలోని కూచింపూడి, న్యాయంపల్లి గ్రామాల్లోని సచివాలయాలను ఆయన బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కూచింపూడిలోని ఆధార్ అప్‌డేషన్ కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ సిబ్బంది పనిచేస్తున్న విధానాన్ని పరిశీలించారు. విధులకు క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ఆలస్యంగా వస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్‌కి మెమో ఇచ్చారు. న్యాయంపల్లి సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. మహిళా పోలీస్, గ్రామ సర్వేయర్ల రికార్డులను సక్రమంగా నిర్వహించని కారణంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్రాలకు కేంద్రం సక్రమంగా నిధులు కేటాయించడం లేదు

ఉంగుటూరు: తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. బుధవారం ఉంగుటూరు మండలం నాచుగుంటలో నిర్వహించిన ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన నామానాగేశ్వరరావు మాట్లాడుతూ కాళేశ్వరావు ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, రైతులకు ప్రభుత్వం చేస్తున్న మేలు మళ్లీ టీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. కేంద్రం రాష్ట్రాలకు ఇచ్చే వాటా నిధులు సక్రమంగా కేటాయించడం లేదని దీనిపై పార్టీ పోరాటం చేస్తోందన్నారు.

గుండుగొలనులో కంటి వైద్య శిబిరం

భీమడోలు: గుండుగొలనులో శ్రీసత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఎంఎస్ఆర్ కల్యాణ మండపంలో రాజమహేంద్రవరం వేమగిరిలోని పరమహంస యోగానంద వైద్య బృందం పరిసర గ్రామాలకు చెందిన 125 మందికి కంటి వైద్య పరీక్షలు చేసారు. 14 మందికి కంటి ఆపరేషన్లు అవసమని గుర్తించారు. సత్యసాయి సేవా సంస్థ జిల్లా మెడికల్ కోఆర్డినేటర్ కోడూరి నరసింహమూర్తి, కన్వీనర్ జి.సుబ్బారావు, మాజీ ఉపసర్పంచ్ మామిళ్లపల్లి కాశీబాబు, పెద్దలు వగ్వాల హేమ సుబ్బారావు పాల్గొన్నారు.

‘సంపూర్ణ పోషణ’తో పండంటి బిడ్డ

- వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంతో సత్ఫలితాలు
- రక్తహీనత నివారణకు దోహదం
- గర్భిణుల్లో తగ్గుతున్న పౌష్టికాహార లోపం
- నియోజకవర్గ పరిధిలో 19,370 మందికి లబ్ధి



అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటున్న గర్భిణులు, బాలింతలు

పెదవేగి : గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం సత్ఫలితాలు ఇస్తోంది. ఈ పథకం వల్ల ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలు ఇప్పుడు స్పష్టంగా కన్పిస్తున్నాయి. పేదరికం వల్ల గర్భిణులు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల వారికి పుట్టిన బిడ్డలు పోషణ లోపంతో బాధపడుతూ అనేక వ్యాధుల బారిన పడేవారు. పిల్లలు సరైన ఎదుగుదలకు నోచుకోవడం లేదని గుర్తించిన ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టింది. మూడేళ్ల క్రితం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. గర్భిణులకు గతంలో ఇచ్చే పప్పు, పాలు, గుడ్డుకు అదనంగా మరో ఆరు రకాల పోషకాహారం అందించడంతో వారిలో రక్తహీనత తగ్గింది. తద్వారా ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిస్తున్నారు.

సంపూర్ణ పోషణ కిట్ల సరఫరా

గర్భిణులు, బాలింతలకు కిలో రాగి పిండి, కిలో అటుకులు, 250 గ్రాముల వేరుశనగ చిక్కీ, కిలో జొన్నపిండి, 250 గ్రాముల బెల్లం, 250 గ్రాముల ఎండు ఖర్జూరం, మూడు కిలోల బియ్యం, అరకిలో నూనె, అరకిలో పప్పు, ఐదు లీటర్ల పాలు, 25 కోడిగుడ్లు ఇస్తున్నారు. వీటన్నింటినీ డ్రైరేషన్‌గా లబ్ధిదారుల ఇళ్లకు పంపిస్తున్నారు.

దెందులూరు నియోజకవర్గ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో..

పెదపాడు, భీమడోలు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో పెదపాడు, పెదవేగి, దెందులూరు ఏలూరు రూరల్ మండలాల్లో 279 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల్లో గర్భిణులు 2,073 మంది బాలింతలు 1,931మంది, ఏడు నెలలనుంచి మూడేళ్లలోపు పిల్లలు 8,559, మూడునుంచి ఆరేళ్ల లోపు పిల్లలు 6,807 మంది ఉన్నారు. వీరందరూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో ఇప్పుడు లబ్ధి పొందుతున్నారు.

ఏడు నెలల నుంచి మూడేళ్ల వరకు చిన్నారులకు..

నెలకు రెండున్నర కిలోల బాలామృతం, ప్రతి రోజు 15 గ్రాముల పప్పు, 50 గ్రాముల ఆకు కూర, 100 ఎం.ఎల్ పాలు, కోడిగుడ్డు అందిస్తున్నారు. మూడు నుంచి ఆరేళ్ల చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం వండి పెడుతున్నారు.

మెనూ ఇలా..

సోమ, గురువారాల్లో అన్నం, కూరగాయలతో సాంబారు, కోడిగుడ్డు కూర, 100 ఎం.ఎల్ పాలు, మంగళ, శుక్రవారాల్లో అన్నం, పప్పు, తోటకూర కూర, కోడి, గుడ్డు, 100 ఎం.ఎల్ పాలు, బుధ, శనివారాల్లో అన్నం లేదా వెజిటబుల్ రైస్ లేదా, పులిహోర, గోంగూర కూర, కోడిగుడ్డు, 100 ఎం, ఎల్ పాలు అందిస్తున్నారు.



చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు అందించే మెను వివరాలు

తల్లీబిడ్డ సంక్షేమానికి కృషి



సంపూర్ణ పోషణ పథకం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఎంతగానో ఉపయోగపడుతోంది. అన్నిరకాల పోషకాలతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తోంది. ప్రతి తల్లీ బిడ్డా సంక్షేమానికి గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం ప్రత్యేక ప్రణాళికతో మాతా శిశు సంరక్షణకు అధిక మొత్తంలో బడ్జెట్ కేటాయించి, కృషి చేస్తున్నారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుంది.

– కొఠారు అబ్బయ్యచౌదరి, ఎమ్మెల్యే, దెందులూరు నియోజకవర్గం

250 మంది గర్భిణులపై సర్వే



మండలాల్లో ప్రయోగాత్మకంగా 250 మంది గర్భిణులపై సర్వే నిర్వహించాం. మూడో నెల నుంచి ప్రసవించే వరకూ ప్రభుత్వం అందించే వైఎస్సార్ పోషణ కిట్‌తో పాటు. ఐరన్ మాత్రలు తీసుకున్న వారిలో 9 శాతం ఉన్న హిమోగ్లోబిన్ 11 శాతానికి పెరిగింది. రక్తపోటు సాధారణంగా ఉంది. 80 శాతం మందికి సహజ ప్రసవాలు జరిగాయి. పుట్టిన బిడ్డలు గతంలో రెండు కిలోలు ఉంటే ఇప్పుడు రెండున్నర కిలోల వరకు ఉంటున్నారు. మాతా మరణాలను అరికట్టగలిగాం.

– ఎం సునీల్‌రాజశేఖర్, సీడీపీఓ, పెదపాడు ప్రాజెక్ట్

సచివాలయ వ్యవస్థతో ప్రజల ముంగిటకు పాలన

- కైకరంలో ఆసరా చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఉంగుటూరు: ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం కై కరం జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వడ్డీ రాయితీని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేస్తున్నారని అన్నారు. విప్లవాత్మకమైన పాలన మార్పులు తీసుకు వచ్చి సచివాలయ వ్యవస్థల ద్వారా ప్రజల ముంగిటకు పాలన తీసుకువచ్చారని, వలంటీర్ వ్యవస్థ ద్వారా పథకాలన్నీ ప్రజలకు చేరువ చేశారని అన్నారు. 46 నెలల పాలనలో 2.54 లక్షల కోట్ల రూపాయలు పేదల ఖాతాల్లోకి నేరుగా రూపాయి లంచం లేకుండా జమ చేశారని అన్నారు. కైకరం, గోకవరం గ్రామాల్లో గడచిన నాలుగేళ్లలో వివిధ సంక్షేమం, అభివృద్ధి పనులకు మొత్తం రూ.400 కోట్లు వెచ్చించామన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పుప్పాల గోపి, గోకవరం సర్పంచ్ మిద్దే సత్యవతి మాట్లాడారు. ఈ సభలో ఎంపీడీవో ప్రేమానివ్రత, తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ జయలక్ష్మి, వైసీపీ సచివాలయాల మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, వెలుగు ఏపీఎం పద్మావతి, మరడా మంగారావు, పాపారావు బాబ్జీ, మట్టా మురళి పాల్గొన్నారు.



పెదనిండ్రకొలనులో వైఎస్సార్ ఆసరా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

మహిళాభ్యున్నతికి ప్రభుత్వం కృషి

నిడమర్రు: రాష్ట్రంలోని మహిళాభ్యున్నతికి ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం పెదనిండ్రకొలను వంకా రవీంద్ర కన్వెన్షన్ హాల్లో మండలంలోని 9 గ్రామాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు 3వ విడత ఆసరా (రుణమాఫీ) చెక్కును అందజేసారు. ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి మహిళా సంఘాల సభ్యులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం తోకలపల్లి, బైనేపల్లి, ఆముదాలపల్లి, చిననిండ్రకొలను, దేవగోపవరం, పెదనిండ్రకొలను, నిడమర్రు, మందలపర్రు, గుణపర్రు గ్రామాలకు చెందిన 503 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 4.25 కోట్లు నగదు చెకులు పంపిణీ ఎమ్మెల్యే వాసుబాబు అందించారు. జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షులు వెజ్జు వెంకటేశ్వరరావు, రాష్ట్ర సూర్యబలిజ కార్పొరేషన్ చైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, జెడ్పీటీసీ కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సచివాలయాల మండల సమన్వయ కర్త నౌడు అచ్యుతరామారావు, వైఎస్ ఎంపీపీలు సమయం వీరరాఘవులు, బండి రమణ విస్సాకు, సర్పంచ్‌లు గణసల కృష్ణకుమారి, వంజరపు సత్యనారాయణ, ఓగిరాల ప్రభాకరరావు, నారాయణమ్మకృష్ణారావు, ముగ్గళ్ల యకోబు, దెందుకూరి త్రిమూర్తిరాజు, ఎంపీటీసీలు ముదునూరి త్రివేణి, దూసనపూడి సత్యనారాయణ, చినిమల్లి సరసింహమూర్తి, బొక్క వెంకట లక్ష్మి, మర్రిపూడి రత్నకుమారి, ఎంపీడీవో పీవీవీ ప్రకాష్, ఏపీఎం రాజశ్రీ గ్రామపార్టీ అధ్యక్షుడు కోడూరి రాంబాబు తదితరులున్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యం



గుండుగొలనులో గర్భిణులకు సీమంతం చేస్తున్న సీడీపీవో కె.విజయలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది

భీమడోలు: రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యంగా పనిచేస్తోందని భీమడోలు ఐసీడీఎస్ సీడీపీవో కె. విజయలక్ష్మి అన్నారు. పోషణ అభియాన్ పక్షోత్సవాల్లో భాగంగా గుండుగొలను, పూళ్ల సెక్టార్లలోని గుండుగొలను- 23, రెడ్డినాయుడు పేట అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం పోషణ పక్వాడాను పురస్కరించుకుని గర్భిణులకు సీమంతాలు, పోషకాహార పదార్థాలను ప్రదర్శించారు. పక్వాడా లోగోను రంగులతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సీడీపీవో కె. విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో ప్రభుత్వం పోషక విలువ గల పదార్థాలను అందిస్తోందన్నారు. గర్భిణులు, బాలింతలు రక్తహీనతను అరికట్టేందుకు చిరుధాన్యాలను ఆహారంగా భుజించాలన్నారు. ప్రభుత్వం పోషణ అభియాన్‌ను ఏప్రిల్ 3వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. హెల్త్ విజిటర్ సబీనా మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహారాన్ని తినడం ద్వారా తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, మాతాశిశు మరణాలు నివారణ సాధ్యమవుతుందన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. పూళ్ల సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందన్నారు. అనంతరం గర్భిణులకు చీరలు, జాకెట్లు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు ఎం.కవిత, డి.శారదామణి, ఎంపీటీసీ గొండు కృష్ణచైతన్య, ఎంఎస్‌కేలు గీతా, సీహెచ్ నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు బి.రాజమణి, చెల్లామణి, అన్నమ్మ, పద్మ, విజయ, దేవిక, సుబ్బలక్ష్మి, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



పోతునూరు పీహెచ్‌సీలో వైద్యసేవలపై డీఎంఅండ్‌హెచ్‌తో ఫోన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: పోతునూరు పీహెచ్‌సీని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో ప్రస్తుతం వైద్యసేవలందిస్తున్న గది, ఆధునీకరించిన భవనం, టాయిలెట్లు, తాగునీరు, మందులు, రిజిస్టర్లు, బెడ్లను ఆయన పరిశీలించారు. వైద్యులు ఎంత మంది, ఎలా సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే వైద్యాధికారిని కృష్ణచైతన్యను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వైద్యులు వైద్య సేవలందిస్తారని తెలిపారు. సాయంత్రం 4 తరువాత బాధితులు వైద్యశాలకు వచ్చి ఫోన్ చేసి వైద్యం పొందవచ్చని ఆమె ఎమ్మెల్యేకు వివరించారు. ఆధునీకరించిన పాత భవనంలోకి వైద్యసేవల విభాగం మార్చి సేవలందించాలని ఎమ్మెల్యే అన్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఆశతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడుతూ పోతునూరు పీహెచ్‌సీలో 24 గంటలూ వైద్యసేవలందించేలా వైద్యులు రాత్రివేళల్లో డ్యూటీలు చేయడంతోపాటు పీహెచ్‌సీలో పెండింగ్ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పళ్ళెం ప్రసాద్, మండలి కొండలరావు, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, తేరా ఆనంద్, సర్పంచ్ బోదుల స్వరూప్, వైఎస్సార్‌సీపీ నాయకులు భట్రాజు సత్యనారాయణ, కాటి సుధాకర్, గొల్లా వీరాస్వామి, రమేష్, ఎంపీహెచ్ఈఓ వెంకటేశ్వరరావు, వలంటీర్లు, వార్డు మెంబర్లు, ఏఎన్ఎంలున్నారు.

యర్రా నారాయణ స్వామి మృతి తీరనిలోటు

గణపవరం: సుదీర్ఘకాలం రాజకీయాల్లో వివిధ పదవులు నిర్వహించిన యర్రా నారాయణస్వామి మరణం జిల్లాకు, రాష్ట్రానికి తీరనిలోటని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేసి, అవినీతి మరక అంటకుండా నీతి, నిజాయతీలతో రైతుల పక్షపాతిగా ఆరు దశాబ్దాలు రాజకీయాల్లో అనేక పదవులు నిర్వహించిన యర్రా నారాయణస్వామి నేటితరం నాయకులకు ఆదర్శప్రాయుడని బుధవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వాసుబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టు సాధనా సమితి కన్వీనర్‌గా మూడు దశాబ్దాలపాటు ఎన్నో ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు.ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. బుధవారం యర్రా నారాయణస్వామి మరణించిన విషయంతెలుసుకున్న పలువురు నాయకులు రాజకీయాలకు అతీతంగా ఆయన స్వగ్రామం ఉండి మండలం ఉప్పులూరు వెళ్లి ఆయన మృతదేహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు.

పేకాటస్థావరంపై దాడి

గణపవరం: గణపవరం మండలం చిలకంపాడులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న గణపవరం ఎస్సై వేముల వెంకటేశ్వరరావు బుధవారం సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ.1,240 స్వాధీనం చేసుకుని, ముద్దాయిలను కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై తెలిపారు.

రామాలయం నిర్మాణానికి విరాళం

దెందులూరు: పోతునూరులో కోదండ రామాలయానికి సర్పంచ్ బోదుల స్వరూప్ రూ.25,116 విరాళం అందించారు. ఆయన తండ్రి బోదుల రాఘవులు పేరిట కోదండ రామాలయ నిర్మాణానికి ఈ విరాళం బుధవారం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ స్వరూప్‌ను అభినందించారు.

రూ.54 కోట్లు డ్వాక్రా మహిళల ఖాతాల్లో జమ



పెదపాడు మండలంలోని కలపర్రులో డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: నియోజకవర్గంలోని వైఎస్సార్ ఆసరా పథకంలో సుమారు రూ.54కోట్లు డ్వాక్రా మహిళలకు అందించినట్లు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని కలపర్రులో బుధవారం రాత్రి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కలపర్రులో డ్వాక్రా మహిళలకు ఆసరా పథకంలో భాగంగా రూ. 48,29,772 చెక్కును డ్వాక్రా మహిళలకు అందిస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి గడప గడపకూ వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించి, బ్రోచర్ అందించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛను, డ్రైనేజీ నిర్మాణం, రహదారుల అభివృద్ధి తదితర సమస్యలు ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన స్పందించి సంబంధిత శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ తమ పరిధిలో లేని వాటిని వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అర్హులందరికీ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింతగా వివరించాల్సిన అవసరముందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, గోగుంట సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యన్నారాయణ, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, దెందులూరు మండల కన్వీనర్ కామిరెడ్డి నాని, సర్పంచ్ వట్రపు విష్ణు తులసి కోటిరెడ్డి, ఏలూరు డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, ఎంపీటీసీ కంభాల నాగరాజు, కొక్కిరపాడు ఎంపీటీసీ వీరంకి బుజ్జి, స్థానిక నాయకులు బోదవరపు వెంకటేశ్వరరెడ్డి, రావులపాటి బోస్‌రెడ్డి, వట్రపు గోవిందరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గూడవల్లి కిరణ్‌కుమార్, ఏపూరు సర్పంచ్ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కడిమి గోవిందరావు, మాజీ సర్పంచ్ చిన్నం వెంకటేశ్వరరావు, కొక్కిరపాడు సర్పంచ్ మరీదు రెడ్డియ్య, తహసీల్దార్ జీ విజయ కుమార్‌రాజు, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, ఏపీఎం దాసరి సుమలత పాల్గొన్నారు.

వట్టి పార్థసారథి మృతి జిల్లాకు తీరని లోటు



వట్టి వెంకటరంగ పార్థసారథి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: నైతిక విలువలు, విశ్వాసనీయతకు మారుపేరుగా నిలిచే ఉమ్మడి రాష్ట్రాల మాజీ ఎమ్మెల్సీ వట్టి వెంకటరంగ పార్థసారథి సేవలు చిరస్మరణీయమని పలువురు అన్నారు. పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురంలోని వట్టి వెంకటరంగపార్థసారథి ఇంటి వద్ద బుధవారం ఆయన సంతాప సభ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ, డీసీసీబీ మాజీ చైర్మన్ వట్టి వెంకటరంగ పార్థసారథి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్‌కుమార్, కేవీపీ రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు ఈలి నాని, బాబ్జి, పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. పార్థసారథి పెద్ద కుమారుడు రమేష్‌ను పలువురు పరామర్శించారు. డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీలు, సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్, వైసీపీ యువనాయకుడు కొట్టు విశాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్‌కే బేగ్, ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌చార్జి హరికుమార్‌రాజు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం



ప్రభుత్వ పాఠశాలకు స్థలాన్ని దానం చేసిన మేడికొండ రాజ్యలక్ష్మిని సత్కరిస్తున్న ఎంపీపీ తాతా రమ్యకుమార్

పెదవేగి : పేద విద్యార్థుల అభ్యున్నతికి దాతల సహకారం అభినందనీయమని పెదవేగి ఎంపీపీ తాతా రమ్యకుమార్ అన్నారు. బుధవారం పెదవేగి మండలం గార్లమడుగులోని ఓరియంటల్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ సభ అట్టహాసంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ, అతిథులుగా ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్. ఎంఈఓ సీహెచ్ బుద్ధవాస్ పాల్గొన్నారు.సభకు సర్పంచ్ జిజ్జువరపు నాగరాజు అధ్యక్షతన వహించారు. గార్లమడుగులో 50 ఏళ్లుగా ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తున్న పాఠశాలను కరస్పాండెంట్ మేడికొండ రాజ్యలక్ష్మీ పాఠశాలతోపాటు స్థలాన్ని ప్రభుత్వానికి దానం చేశారు. ఈ సందర్భంగా ఆమెను ఎంపీపీ దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.